# ఆరవ భారత్-చిలి విదేశాంగ శాఖ సంప్రదింపులు

అక్టోబర్ 31, 2014

భారత్ చిలి ల మధ్య ఆరవ విదేశాంగ శాఖ సంప్రదింపులు న్యూ ఢిల్లీ లో అక్టోబర్ 31, 2014 న జరిగినవి. భారత దేలెగేషన్ కు ప్రత్యేక కార్యదర్శి (అమెరికాస్ & CPV) శ్రీ ఆర్. స్వామినాథన్ నేతృత్వం వహించగా, చిలీయన్ దేలెగేషన్ కు చిలి రిపబ్లిక్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ ఎడ్గర్డో రివెరోస్ మరిన్ నేతృత్వం వహించారు.

రెండు దేశాలు దగ్గరి స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కలిగి వున్నాయి. FOC సమావేశములో రెండు పక్షాలు ద్వైపాక్షిక సంబంధము లోని అన్నీ అంశాలను మరియు ముఖ్యమైన ప్రాంతీయ ఇంకా అంతర్జాతీయ విషయాలను సమీక్షించారు. రాజకీయ సంబంధాలు, సాంకేతిక సహకారము, వ్యాపారము మరియు పెట్టుబడుల గురించి కూడా చర్చించారు. అనేక నూతన రంగములలో సహకార అవకాశాలను కూడా గుర్తించారు.

FOC సమావేశమును విజయవంతముగా నిర్వహించడముపై ఇరు పక్షాల నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 31, 2014